ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 21.06.2024 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రంలో Shamshabad అంతర్జాతీయ విమానాశ్రయం సమీపంలో హెల్త్ టూరీజం హబ్ ను ఏర్పాటు చేసే ఆలోచనలో ఉన్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలియచేశారు.

2. సింగరేణి సంస్థ ప్రస్తుత అధ్వాన్న పరిస్తితి బీఆర్ఎస్ పార్టీ కారణంగానే అని కేంద్ర గనుల శాఖమంత్రి కిషన్రెడ్డి విమర్శించారు.

3. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెలంగాణ ప్రజల హక్కులను, ఆస్తులు, వనరులను కుట్రపూరితంగా తాకట్టు పెడుతున్నాయని బీఆర్ఎస్ కార్యానిర్వహక అధ్యక్షుడు తారక రామారావు ఆరోపించారు.

4 National Testing Agency (NTA) పారదర్శకంగా, సజావుగా, నిష్పక్షంగా పరీక్షలు నిర్వహించేలా చూసేందుకు కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ ఒక ఉన్నత స్థాయి నిపుణుల కమిటీ ఏర్పాటు చేసింది.

**CM**: రాష్ట్రంలో హెల్త్ టూరీజం హబ్ ను ఏర్పాటు చేసే ఆలోచనలో ఉన్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలియచేశారు.అందరికీ వైద్యం అందుబాటులో ఉండాలనేదే ప్రభుత్వ లక్ష్యం అని వెల్లడించారు. Shamshabad అంతర్జాతీయ విమానాశ్రయం సమీపంలో 500 నుంచి 1000 ఎకరాలలో ఏర్పాటు చేసే హెల్త్ హబ్ కోసం త్వరలో భూమి సేకరిస్తారని చెప్పారు. ప్రపంచంలో అత్యుత్తమ ప్రమాణాల వ్యవస్థలతో పోటీపడి నాణ్యమైన ఆరోగ్య చికిత్సలు అందించడం లక్ష్యమని ఆయన చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా అత్యున్నత వైద్య సంస్థలను ఇక్కడ తమ విభాగాలు ఏర్పాటు చేయవలసిందిగా ఆహ్వానిస్తామని ముఖ్యమంత్రి చెప్పారు. హైదరాబాద్ లోని బసవతారకం కాన్సర్ ఆసుపత్రి 24 వ వార్షికోత్సవంలో మాట్లాడుతూ రేవంత్ రెడ్డి పశ్చిమాసియా దేశాల నుంచి అనేక మంది చికిత్స కోసం హైదరాబాద్ సందర్శిస్తూ ఉంటారని, చికిత్స కోసం వచ్చే వారి కోసం ఒక గ్రీన్ చానెల్ ఏర్పాటు చేస్తామనీ చెప్పారు. ప్రతిపాదిత hub లో Basavatarakam ఆసుపత్రికి కూడా భూమి కేటాయిస్తామని ఆయన చెప్పారు.

Kishan reddy: సింగరేణి సంస్థ ప్రస్తుత అధ్వాన్న పరిస్థితి బీఆర్ఎస్ పార్టీ కారణంగానే అని కేంద్ర గనుల శాఖమంత్రి కిషన్రెడ్డి విమర్శించారు. లాభాల్లో ఉన్న సింగరేణి సంస్థను అప్పులపాలు చేసిన ఘనత మాజి ముఖ్యమంత్రి చంద్రశేకర్ రావు కు దక్కుతుందని ఆయన అన్నారు. బీఆర్ఎస్ పాలనలో మితిమీరిన రాజకీయ జోక్యంతో సింగరేణి సంస్థను ఓటుబ్యాంక్గా ఉపయోగించుకున్నారని, చంద్రశేకర్ రావు కుటుంబం ఇష్టారాజ్యంగా సింగరేణిని దోచుకుని ఆర్థిక విధ్వంసం చేశారని ఆరోపించారు. 2014 లో ఈ ప్రభుత్వ రంగా సంస్థలో 35 వేల కోట్ల రూపాయల డిపోసిట్ లు ఉండగా, brs నిర్వాకంతో ఇప్పుడు విద్యుత్ ఉత్పత్తి

కంపెనీల నుంచి 30 వేల రూపాయల బకాయిలు ఉన్నాయని ఆయన అన్నారు. సింగరేణి శ్రేయస్సు కోసం అన్ని చర్యలు తీసుకుంటామని చెప్తూ ఆయన, సంస్థను ప్రైవేట్ పరమ చేస్తామన్న వార్తల్లో నిజం లేదన్నారు.

**BRS:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెలంగాణ ప్రజల హక్కులను, ఆస్తులు, వనరులను కుట్రపూరితంగా తాకట్టు పెడుతున్నాయని బీఆర్ఎస్ కార్యానిర్వహక అధ్యక్షుడు తారక రామారావు ఆరోపించారు. ఇప్పటికే నదీ జలాల వాటాను వదులుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం తీరు ప్రజలకు అర్థం అయిందని, తాజాగా BJPకి మద్దతిస్తూ సింగరేణి బొగ్గు గనుల ప్రయోజనాలను దెబ్బతీస్తోందని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.  కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలోని బొగ్గు గనులను వేలం ప్రయత్నాన్ని, తమ ప్రభుత్వం వ్యతిరేకించడం వల్ల తట్టెడు బొగ్గు కూడా ఆ కంపెనీలు ఉత్పత్తి చేయలేకపోయాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం గనులను కేటాయించినా, కేవలం రాష్ట్ర ప్రభుత్వ విధానం వల్లనే ఆ కంపెనీలు సింగరేణి బొగ్గును తవ్వలేకపోయాయని పేర్కొన్నారు. తెలంగాణా ప్రజలు ముఖ్యమంత్రి Revanth Reddy, Bhatti Vikramarka, Kishan Reddy లను బొగ్గు గనుల వేలం విషయంలో క్షమించారని అన్నారు. తెలంగాణ ప్రజల ఆశయాల కోసం పోరాడింది తమ ప్రభుత్వమేనని, కాంగ్రెస్ ప్రజల ఆశయాలను విస్మరిస్తోందని ఆయన అన్నారు. Chandrashekar Rao నేతృత్వంలో BRS party తెలంగాణలో బొగ్గు గనుల వేలాన్ని ముందు నుంచి వ్యతిరేకయిస్తోందనీ, ఏ వేలంలో ఎన్నడూ పాల్గొనలేదనీ అన్నారు.

**ASIFABAD: ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న బొగ్గు బ్లాకులను ఎటువంటి వేలంపాట లేకుండా నేరుగా సింగరేణి కేటాయించాలని వామపక్షాల నాయకులు డిమాండ్**

**చేశారు. ASIFABAD జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ వద్ద ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రానికి మణిహారంలో ఉన్న సింగరేణి నీ అభివృద్ధి చేయడం ప్రభుత్వ ప్రధాన కర్తవ్యం అన్నారు**

**NTA- COMMITTEE:** National Testing Agency (NTA) పారదర్శకంగా, సజావుగా, నిష్పక్షంగా పరీక్షలు నిర్వహించేలా చూసేందుకు కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ ఒక ఉన్నత స్థాయి నిపుణుల కమిటీ ఏర్పాటు చేసింది. ఏడుగురు సభ్యులా కమిటీకి ISRO మాజీ Chairman Dr. K. Radhakrishnan నేతృత్వం వహిస్తారు. Nta పరీక్షల నిర్వహణలో సమర్థత పెంచి, అవకతవకలు నివారించేందుకు ఈ కమిటీ సిఫారసులు చేస్తుంది.

**PROTEST**: నీట్ పరీక్షను, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ -NTA నూ వెంటనే రద్దు చేసి, పరీక్షను తిరిగి నిర్వహించాలని ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ డిమాండు చేశారు. పలు విద్యార్థి సంఘాల నాయకులతో కలసి కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి నివాసాన్ని చుట్టుముట్టేందుకు ప్రయత్నించటంతో వారిని పోలీసులు నల్లకుంట, amberpet పోలీసు స్టేషన్ కు తరలించారు.    NSUI, AISF, SFI, PDSU సహా పలు విద్యార్థి సంఘాల నాయకులు ఈ నిరసనలో పాల్గొన్నారు.

medak:  మెదక్ జిల్లాలోని మిషన్ భగీరథ నల్లా కనెక్షన్ లపై ఇంటింటి సర్వేలో వేగం పెంచి సకాలంలో  పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి  మెదక్ జిల్లా మిషన్ భగీరథ. నల్లా కనెక్షన్ల పై ఇంటింటా సర్వే  నిర్వహణ తీరును సంబంధిత అధికారులతో సమీక్షించారు. జిల్లాలో నిర్వహిస్తున్న మిషన్ భగీరథ నల్లాల సర్వే మండలాల వారిగా ప్రణాళిక బద్ధంగా ఈ సర్వే అత్యంత పారదర్శకంగా

నిర్వహించాలని ఆదేశించారు. ధృతగా పనిచేయాలన్నారు.

**GST-COUNCIL**: జి.ఎస్.టి మండలి 53వ సమావేశం న్యూఢిల్లీలో జరుగుతోంది. ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ అధ్యక్షతన జరుగుతున్న ఈ సమావేశం కేంద్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత జిఎస్టి సమితి నిర్వహిస్తున్న తొలి సమావేశం గత ఏడాది అక్టోబర్లో జరిగిన చివరి సమావేశంలో జిఎస్టి కౌన్సిల్ జిఎస్టి తీర్పు సంఘాల ప్రతిపాదనలో భాగంగా అధ్యక్షుడు సభ్యుల నియామకానికి సంబంధించిన షరతుల్లో కొన్ని సవరణల సిఫారసు చేసింది అర్హత వయోపరిమితికి సంబంధించి ఈ సిఫారసులు చేశారు.

**WEATHER:** రానున్న 24 గంటల్లో అదిలాబాద్ కొమరం భీం ఆసిఫాబాద్ మంచిర్యాల నిర్మల్ పెద్దపల్లి జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయి వాతావరణ శాఖ తన రోజువారి నివేదికలో ఈ విషయం తెలియజేస్తూ ఉరుములతో కూడిన జల్లులు ఈదురు గాలులు ఇస్తాయనిన్న నాలుగు రోజుల్లో రాష్ట్రంలో అక్కడక్కడ ఉరుములతో కూడిన జల్లులు పడతాయని హెచ్చరించింది. నైరుతి రుతుపవనాలు తెలంగాణలో చురుగ్గా ఉన్నాయి అనేక ప్రాంతాల్లో తెలంగాణలో వర్షం కురిసింది.

**MAHESH MLC: రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఏక కాలంలో 2 లక్షల రూపాయల రైతు రుణ మాఫీ కి నిర్ణయం తీసుకున్న విషయాన్ని ప్రజలకు తెలియచెప్పాలని ఎమ్మెల్సీ, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. ఎన్ని ఆర్థిక అవాంతరాలు వచ్చినా కూడా అన్నింటినీ అధిగమించి 31 వేల కోట్ల రూపాయలు రుణ మాఫీ చేసేందుకు నిర్ణయం తీసుకున్నారనీ, ఈ రోజు, రేపు అన్ని మండల, నియోజక వర్గ, జిల్లా కేంద్రాలలో రైతు రుణ మాఫీ అమలు**

**సందర్భంగా సంబరాలు నిర్వహించాలని ఆయన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.**
**PEDDAPALLI: ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాల్సిన అవసరం ఉందని హైకోర్టు జడ్జి జస్టిస్ సూరేపల్లి నంద తెలిపారు. పెద్దపల్లి జిల్లా న్యాయాధికారుల సమీక్షా సమావేశానికి విచ్చేసిన జస్టిస్ సూరేపల్లి నంద పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. కోర్టు ప్రాంగణంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, జిల్లా వైద్యారోగ్య శాఖ సహకారంతో ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంపును హైకోర్టు జడ్జి ప్రారంభించారు.**

**NIRANJAN**: రాష్ట్రంలో రైతులు అనిశ్చితి తో కూడుకున్న భవిష్యత్తును ఎదుర్కొంటున్నారని డిఆర్ఎస్ కి చెందిన మాజీ మంత్రులు నిరంజన్ రెడ్డి ఎర్రబెల్లి దయాకర్ రావు అర్పించారు కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ పెట్టుబడి పథకంలో వానాకాలం వాయిదాను ఇంకా అమలు చేయవలసి ఉందని వారు తెలంగాణ భవన్లో ఈరోజు విలేకరుల సమావేశంలో ఆరోపించారు రైతు భరోసా అమలు చేసేందుకు విధివిధానాలను ప్రభుత్వం ఇంకా ఖరారు చేయవలసి ఉందని వర్షాలు కురవడంతో ఖరీఫ్ కరికాల పాలు పూర్తిస్థాయిలో జరుగుతున్నప్పటికీ ఈ అమలుకు ఇంకా విధి విధానాలు ఖరారు కాదని వారు ఆరోపించారు యాసంగి పంటలకు ఎకరానికి పదివేల రూపాయల సహాయాన్ని కూడా ఇంకా పంపిణీ చేయలేదని ఆయన అన్నారు.

**RAID**: ఈనెల 1 20 తేదీల మధ్య ఔషధ నియంత్రణ ప్రాతికర సంస్థ వివిధ రకాల ఉల్లంఘనలకు సంబంధించి 20 కేసులు నమోదు చేస్తుంది తప్పుదోవ పట్టించే ప్రకటనలు ధరల విషయంలో అవకతవక్కలు తప్పుడు పేరుమీద తయారుచేసి

అమ్ముతున్న ఔషధాలు లైసెన్సు లేని మందుల షాపులు మొదలైన అనేక ఉల్లంఘనలకు సంబంధించి తెలంగాణ వ్యాప్తంగా దాడులు జరిపి ఔషధారణ నియంత్రణ సంస్థ ఈ కేసులు నమోదు చేసింది.

**TRIBAL**: ఆదివాసీ మహిళలపై దాడులు చేసేవారిని ప్రభుత్వం ఊపేక్షించబోదని, కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. నాగర్ కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మొలచింతలపల్లి తాండకు చెందిన ఆదివాసీ మహిళను మంత్రి ఈ ఉదయం పరామర్శించారు. బాధిత మహిళ ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ... ప్రభుత్వం బాధితులకు అండగా ఉంటుందని చెప్తూ... 2 లక్షల రూపాయిల ఆర్థిక సహాయం ప్రకటించారు. వారి ముగ్గురు ఆడపిల్లలకు రెసిడెన్షియల్ స్కూల్ లో విద్యను అందిస్తామని మంత్రి చెప్పారు. పనికి రావడం లేదని, చెంచు మహిళపై అదే గ్రామానికి చెందిన యాజమని ఆదీవాసి మహిళపై అమానుష దాడికి పాల్పడిన సంగతి తెలిసిందే. వారం రోజులపాటు ఆమెని నిర్బంధించి ముగ్గురు వ్యక్తులు కళ్ళల్లో కారం కొట్టి హింసించారు.

**SUKANYA:** ఈ ఏడాది UPSC ర్యాంకులు సాధించిన ర్యాంకర్ల బృందం స్ఫూర్తి పేరిట – వందమంది పేద బాలికలకు సుకన్యా సమృద్ధి ఖాతాలకు నిధులు సమకూర్చారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం కాంపస్ లో Jama-i-Osmania తపాలా కార్యాలయంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఈ విషయాన్ని పోస్టు మాస్టర్ జనరల్ TM శ్రీలత తెలియజేశారు. మంచి ఉద్దేశ్యం కోసం నిధులు

సమకూర్చిన ర్యాంకర్లను ఆమె అభినందించారు. Sukanya Samriddhi ఖాతాలతో పాటు బాలికల తల్లులు, సంరక్షకులకు India Post Payment Bank digital ఖాతాలు కూడా తెరిచారు.

**PRE BUDGET MEET:** ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ఈరోజు రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాల ముఖ్యమంత్రులు ఆర్థిక మంత్రులతో న్యూఢిల్లీలో సమావేశం జరిపారు. సార్వత్రిక బడ్జెట్ కి ముందుగా ఆర్థిక మంత్రి జరిపే సంప్రదింపుల్లో భాగంగా ఈ సమావేశం జరిగింది. Goa, Meghalaya, Mizoram, Nagaland, Sikkim ముఖ్యమంత్రులు, Bihar, Madhya Pradesh, Odisha, Rajasthan Telangana ల ఉపముఖ్యమంత్రులు ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి ఆర్థిక శాఖ కార్యదర్శి టీవీ సోమనాథన్ ఆర్థిక వ్యవహారాల కార్యదర్శి ఉన్నతాధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు. నిన్న నిర్మల సీతారామన్ బడ్జెట్ కి ముందు సంప్రదింపుల్లో భాగంగా రైతు సంఘాల ప్రతినిధులు వ్యవసాయ ఆర్థికవేత్తలతో సమావేశం జరిపారు అంతకుముందు ఆర్థిక పెట్టుబడి మార్కెట్ల రంగం పారిశ్రామిక దిగ్గజాలు వివిధ సంఘాల ప్రతినిధులతోనూ ప్రముఖ ఆర్థిక నిపుణులతోనూ కూడా నిర్మల సీతారామన్ సంప్రదింపులు నిర్వహించారు.

Basic HTML view

**ALL INDIA RADIO: HYDERABAD**

**REGIONAL NEWS BULLETIN 22nd JUNE, 2024**

**SDP:**

**MGL**

**PAGE NO: 01**

**GST-COUNCIL**: The 53rd GST Council meeting is underway in New Delhi. Union Finance Minister Nirmala Sitharaman is chairing the